క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
15-11-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:236

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


సోనియా 'ఆత్మకథ' కొనాల్సిందే!

కాంగ్రెస్ శ్రేణులకు ఇదో విధేయ పరీక్ష

నేతల చేతులు పుస్తకం

సోషల్ మీడియాలో సెల్ఫీలతో కలకలం

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: దేశవ్యాప్తంగా కాంగ్రెస్ రాజకీయం సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకం చుట్టూ తిరుగుతోంది. ఆమె రాసిన జీవిత చరిత్ర పుస్తకం : ఏ జర్నీ ఆఫ్ లవ్ ఇప్పుడు



2లో

విశాఖ ఫ్రాంచైజీ ఎప్పుడు?!



ఐపీఎల్ విస్తరణకు బీసీసీఐ కసరత్తు

గుజరాత్, మహారాష్ట్రకు రెండో జట్టుకు అవకాశం

ఏపీకి ఒక్క జట్టు కూడా లేని వైనం

తెలుగు రాష్ట్రాలకు ఒక్క హైదరాబాద్ సన్‌రైజర్స్ మాత్రమే అవకాశం

క్రైమ్ మిర్రర్, స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ కొత్త ఫ్రాంచీల రేసులో విశాఖ లేకపోవడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది.

3లో



తెలంగాణలో పోలీస్ అధికారుల బదిలీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ ను ఆ కీలక బాధ్యతల నుంచి తప్పించి.. అప్రాధాన్య పోస్టుగా భావించే ఫైర్ సర్వీసెస్ బిజీగా బదిలీ చేయడం వెనుక ఏం జరిగిందనే దానిపై అనేక చర్చలు తెరవెనుక జరుగుతున్నాయి. సజ్జనార్ బదిలీకి కారణమైన వాటిలో కీలకమైన అంశంపై జూలైనాటి మెటా కేసు వివాదం

2లో

సజ్జనార్ బదిలీ వెనుక
జరిగింది అదే!

మెటా ఇండియా బాస్ పై కేసు

ప్రధాని ఫోటో మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం

బిజెపి నేతల ఫిర్యాదుతో చర్యలకు ఉపక్రమణ

కాంగ్రెస్ హై కమాండ్ ఆగ్రహంతో మూల్యం చెల్లించుకున్న పోలీస్ కమిషనర్

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన మార్ఫింగ్ వీడియో లు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో చక్కర్లు కొడుతున్నాయి

ఇవేం రాజకీయాలు
రాహుల్!

మోడీపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు

ఆధారాలు ఉన్నాయంటూ ప్రకటన

బహిరంగ చర్చకు రావాలని సవాల్

పార్లమెంటులో చర్చిద్దాం అంటున్న బిజెపి

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: రాహుల్ గాంధీ జాతీయస్థాయిలో ఒక అగ్ర నేత. భావి ప్రధానిగా కాంగ్రెస్ పార్టీ సైతం ప్రచారం చేసుకుంటోంది. మోడీకి ప్రత్యామ్నాయ నాయకత్వం రాహుల్ గాంధీ అన్న ప్రచారం కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రాహుల్ రాజకీయం ఆ స్థాయిలోనే ఉండాలి. కానీ ఇటీవల రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు, విమర్శలు తేలిపోతున్నాయి. తాజాగా ప్రధాని మోడీపై ఫోన్ టాపింగ్ ఆరోపణలు చేశారు. బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. తన వద్ద ప్రధాని మోడీకి వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉన్నాయని.. ఆ వివరాలు తన మొబైల్ ఫోన్‌లోనే

- మిగతా 2వ పేజీలో





2లో

సీనియర్ నటుడు గిరిబాబు
కన్నుమూత

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిరంజీవి, బాలకృష్ణ

పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న బాలయ్య

పరిశ్రమకు తీరని లోటన్న మెగాస్టార్ చిరంజీవి

రఘుబాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



గిగ్ వర్కర్లకు అండగా ఉంటాం..

ప్రతి డెలివరీపై 1 శాతం నగదు జమ: రాహుల్ గాంధీ

తెలంగాణ గిగ్ వర్కర్స్ పాలసీని ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడి

రూ.5 లక్షల ప్రమాద బీమా, పింఛన్, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ

పని, ఆదాయ వివరాలు మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉంటాయని వెల్లడి

వైఫైతో ప్రత్యేక విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ

గిగ్ వర్కర్ల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా, వారి హక్కులు, సంక్షేమానికి భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణ గిగ్ వర్కర్స్ పాలసీని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

2లో

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామనడం పెద్ద జోక్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా

కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు గాలి మూటలుగా మిగిలిపోయాయని విమర్శ

గతంలో ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్ల అమలు ఏమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్



హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన గిగ్ వర్కర్ల సంక్షేమ పథకంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ నోట పలికేవన్నీ గాలి మాటలేనని ఆయన విమర్శించారు. గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పటివరకు గాలి మూటలుగానే మిగిలిపోయిన మాట వాస్తవం కాదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్‌ల అమలు ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

2లో



తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అంటూ ఎక్స్ వేదికగా ధ్వజం

420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సూటి ప్రశ్నలు



3లో

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..
18 నుంచి భారీ వర్షాలు!

బంగాళాఖాతంలో క్రమంగా బలపడుతోన్న అల్పపీడనం

నవంబర్ 16 సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం

కోస్తాంధ్ర, ఒడిశాలలో 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన

సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడుతూ కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వైపు కదులుతోంది. ఇది రానున్న 48 గంటల్లో తుపానుగా



సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత





ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూయడంతో టాలీవుడ్‌లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ అగ్ర కథానాయకులు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణలు గిరిబాబు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ భావోద్వేగ నివాళులర్పించారు. గిరిబాబుతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. గిరిబాబు మరణం పట్ల బాలకృష్ణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన సినీ ప్రస్థానం తొలినాళ్లలోనే గిరిబాబుతో కలిసి 'అన్నదమ్ముల అనుబంధం' సినిమాలో నటించిన క్షణాలను ఆయన ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఆ తర్వాత కూడా తన కెరీర్‌లో వచ్చిన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో గిరిబాబు కీలక పాత్రలు పోషించారని తెలిపారు. గిరిబాబు కేవలం నటుడిగానే కాకుండా మంచి వ్యక్తి అని కీర్తించారు. ఆయన దర్శకుడిగా, నిర్మాతగా కూడా తెలుగు సినిమాకు విశేష సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, గిరిబాబు కుమారుడు నటుడు రఘుబాబుతో పాటు వారి కుటుంబ సభ్యులకు బాలకృష్ణ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి సైతం గిరిబాబు మరణవార్త విని తీవ్ర ఆవేదన చెందారు. గిరిబాబు మృతి తనను ఎంతగానో కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. వెండితెరపై ఎన్నో విభిన్నమైన పాత్రలను పోషించి, తనదైన ప్రత్యేక శైలి నటనతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు చలనచిత్ర రంగానికి గిరిబాబు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొంటూ, గిరిబాబు ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు. గిరిబాబుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఇద్దరు అగ్ర కథానాయకులు సంతాపం తెలపడం సినీ వర్గాలను కదిలించింది.

దుశ్శాసనుడి పాత్రతో ప్రత్యేక గుర్తింపు

గిరిబాబు సినీ ప్రయాణంలో ఎన్నో గుర్తుండిపోయే పాత్రలు ఉన్నాయి. 1977లో వచ్చిన పౌరాణిక చిత్రం 'కురుక్షేత్రం'లో దుశ్శాసనుడిగా ఆయన ప్రదర్శించిన నటన ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, మోహన్ బాబు వంటి ప్రముఖ కథానాయకులతో కలిసి నటించారు. జ్యోతి, మెరుపు దాడి, పసివాడి ప్రాణం, బాలగోపాలుడు, హలో బ్రదర్, సిసింద్రి, లిటిల్ సోల్జర్స్, నిన్నే పెళ్లాడతా, చంద్రలేఖ, నువ్వే కావాలి తదితర చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించారు. మొత్తం మీద 600కు పైగా సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేశారు.

కొత్త తరం సినిమాల్లోనూ కొనసాగిన ప్రస్థానం

సినిమా రంగంలో తరాలు మారుతున్నా గిరిబాబు నటనకు మాత్రం విరామం ఇవ్వలేదు. కొత్త హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులకు చేరువయ్యారు. మహేశ్ బాబు కథానాయకుడిగా నటించిన 'అతడు' సినిమాలో హీరోయిన్ తండ్రిగా కనిపించి మంచి గుర్తింపు పొందారు. గమ్యం, అ ఆ, గీత గోవిందం, డిస్కో రాజా, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, జాతిరత్నాలు వంటి చిత్రాల్లోనూ నటించారు. పాత్ర ఏదైనా తన అనుభవంతో దానికి ప్రత్యేకత తీసుకొచ్చేవారు.


దర్శకుడిగా, నిర్మాతగానూ రాణింపు

నటనతోనే పరిమితం కాకుండా చిత్ర నిర్మాణం, దర్శకత్వం వైపు కూడా గిరిబాబు అడుగులు వేశారు. తన దర్శకత్వంలో 1985లో 'రణరంగం', 1990లో 'ఇంద్రజిత్', 2008లో 'నీ సుఖమే నే కోరుతున్నా' చిత్రాలను రూపొందించారు. మెరుపు దాడి, దేవతలారా దీవించండి తదితర సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. ఇలా నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

గత హామీలను నెరవేర్చకుండా పక్కనపెట్టేసి, ఇప్పుడు కొత్తగా మరో హామీ ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు సరిగ్గా కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా ఆసుపత్రులలో సరిగ్గా పనిచేయడం లేదని ఆయన గుర్తుచేశారు. ఉన్న పథకాలకే దిక్కులేకుండా చేసి, కొత్తగా గిగ్ వర్కర్లకు బీమా, ఆరోగ్య భద్రత కల్పిస్తామంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని సంజయ్ స్పష్టం చేశారు.

సోనియా 'ఆత్మకథ' కొనాల్సిందే!



(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విధేయత పరీక్షగా మారింది. నవంబర్ 10న 544 పేజీల పుస్తకాన్ని విడుదల చేశారు. అయితే ఈ పుస్తకాన్ని కొనని వారు అసలు కాంగ్రెస్ కార్యకర్తలే కారు అన్నట్టుగా పార్టీలో ఒక వాతావరణం కనిపిస్తోంది. సాధారణ కార్యకర్తల నుంచి మొదలుకొని పీసీసీ అధ్యక్షులు, మంత్రుల వరకు ప్రతి ఒక్కరు ఈ పుస్తకాన్ని చేతిలో పెట్టుకుని.. ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ.. అధిష్టానం దృష్టిలో పడేందుకు పోటీ పడుతున్నారు. ఏపీసీసీ చీఫ్ షర్మిల వంటి నేతలు స్వయంగా సోనియా సంతకం చేసిన కాపీని అందుకుని.. ఇది నా జీవిత కాలపు అపురూప జ్ఞాపకం అంటూ పోస్టులు పెట్టారు. తెలంగాణ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఏకంగా ఈ పుస్తకం ఆధారంగా సోనియా గాంధీ బయోపిక్ తీస్తానని ప్రకటించారు.


పుస్తకాల అమ్మకాలు..

హైదరాబాదులో తెలంగాణ ప్రభుత్వం భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆ వేదిక వద్ద ఈ పుస్తకాలు విక్రయాలు, ప్రచారం జోరుగా సాగుతోంది. జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరవుతున్న ఈ సదస్సు ప్రాంగణంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి.. హాజరైన ప్రతి ఒక్కరికి పుస్తకాన్ని కొనుగోలు చేసేలా ఒత్తిడి చేస్తున్నారు. సదస్సుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు పుస్తకాలను కొనుగోలు చేసి.. అక్కడికక్కడే సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

మార్కెటింగ్ వ్యూహం..

సోనియా గాంధీ జీవిత చరిత్రకు సంబంధించి.. ఈ పుస్తక విక్రయాల విషయంలో కాంగ్రెస్ పార్టీ, పబ్లిషర్లు అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. సాధారణంగా ఇలాంటి రాజకీయ ఆత్మకథలు బుక్ స్టోర్లు లేదా అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఈ కామర్స్ సైట్లలో మాత్రమే అందుబాటులోకి ఉస్తారు. కానీ ఈసారి ఏకంగా బ్లింకిట్ వంటి క్విక్ కామర్స్ యాప్లలో ఈ పుస్తకాన్ని అందుబాటులో ఉంచారు. ఎమ్మార్పీ ధరను 1300 గా నిర్ధారించారు. అయితే హార్డ్ కవర్ పుస్తకాన్ని క్లిక్ కామర్స్ సైట్లలో ఏకంగా 450 రూపాయల తగ్గింపుతో అందిస్తున్నారు. కేవలం పది నుంచి 20 నిమిషాల్లో ఇంటి వద్దకే డెలివరీ చేస్తుండడంతో సోషల్ మీడియాలో విపరీతంగా హైప్ క్రియేట్ అవుతుంది

గిగ్ వర్కర్లకు అండగా ఉంటాం..



(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకే అనుకూలంగా కేంద్ర విధానాలు గిగ్ వర్కర్లకు సంబంధించిన సమగ్ర సమాచారం ఇప్పటివరకు అందుబాటులో లేదని, తమ శ్రమకు ఎంత ప్రతిఫలం వస్తోందనే విషయంలోనూ స్పష్టత లేదని రాహుల్ గాంధీ అన్నారు. గతంలో వారి సంక్షేమంపై జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీని ఇప్పుడు నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు కంపెనీలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని విమర్శించారు. గిగ్ వర్కర్లను మోదీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ వెట్టిచాకిరీ కార్మికులుగా మార్చాలని చూస్తున్నాయని ఆరోపించారు. వారిని బానిసలుగా మార్చి దోపిడీ చేయాలనుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. కార్మికులను సేవకులుగా కాకుండా అభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ఫోన్‌లోనే పని, ఆదాయ వివరాలు

గిగ్ వర్కర్లకు రక్షణ కల్పించడమే కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని రాహుల్ తెలిపారు. ప్రతి డెలివరీకి సంబంధించిన వివరాలు, చేసిన శ్రమ, దానికి లభించే ప్రతిఫలం నేరుగా వారి మొబైల్ ఫోన్లలోనే అందుబాటులో ఉంటాయని చెప్పారు. గిగ్ వర్కర్ల సౌకర్యార్థం వైపై వసతితో ప్రత్యేక విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు గిగ్ వర్కర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాహుల్ గాంధీ అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కొత్త చట్టం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. పింఛన్, సామాజిక భద్రత, పొదుపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని గిగ్ వర్కర్ల బోర్డు ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్మికుల హక్కులు, వారి కుటుంబాల విద్య, వైద్యం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్ర ప్రజలకు రాహుల్ గాంధీ వెంటనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయ హస్తం' పచ్చి అబద్ధాల పుట్ట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ... కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రూ. 1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, మూడేళ్లలో రూ. 5,000 కోట్లు కూడా కేటాయించలేదని కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని కూడా గాలికి వదిలేశారని మండిపడ్డారు. అలాగే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కేవలం 10 వేల ఉద్యోగాలతో సరిపెట్టారని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు, పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఇచ్చే అంబేద్కర్ అభయ హస్తం సాయం, మైనార్టీల నిధుల కేటాయింపుల్లోనూ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు, రైతుల సమస్యలపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ నిలదీశారు.

సజ్జనార్ బదిలీ వెనుక జరిగింది అదే!

అంటూ తెలంగాణ బిజెపి నాయకులు ఇచ్చిన ఫిర్యాదు పై జూలై 31న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏకంగా మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాసులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. బిజెపి కార్యకర్తల ఫిర్యాదుతో గ్లోబల్ టెక్ దిగ్గజం పై కేసు నమోదు చేయడం.. కాంగ్రెస్ అధిష్టానం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా కీలకమైన డిజిటల్ ప్లాట్ ఫామ్ లతో సంబంధాలు కొనసాగిస్తున్న తరుణంలో.. రాష్ట్ర పోలీసుల అత్యుత్సాహం జాతీయ స్థాయిలో ఇబ్బందికర పరిస్థితులకు దారితీసిందని ఏఐసీసీ పెద్దలు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మందలించినట్లు ప్రచారం జరిగింది.

అప్పట్లో డిసిపి పై వేటు.. : కేవలం ఈ పరిణామంతో అప్రమత్తమైన ప్రభుత్వం, ఎఫ్ఐఆర్ నమోదైన మరుసటిరోజే అప్పటి సైబర్ క్రైమ్ డిసిపి పై బదిలీ వేటు వేసి నష్ట నివారణ చర్యలకు దిగింది. అయితే ఆ వివాదం అంతటితో ఆగలేదని.. నగర పోలీస్ కమిషనర్ పీఠాన్ని కూడా కదిలించిందని తాజాగా ప్రచారం మొదలైంది. హైదరాబాద్ సిపి విసి సజ్జనార్ ను తప్పించి.. ఆయన స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ ను కొత్త కమిషనర్ గా నియమించింది. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేదా ముందస్తు సమాచారం లేకుండానే అంతర్జాతీయ సమస్త అధిపతి పై కేసు నమోదు కావడం.. దానిని పర్యవేక్షించడంలో వైఫల్యం చెందారనే అసంతృప్తితోనే సజ్జనార్కు ఈ బదిలీ వేటు పడిందని విశ్లేషణలు వస్తున్నాయి.

అంచనా వేయలేక..: రాజకీయ సున్నితత్వం, జాతీయస్థాయి పరిణామాలను అంచనా వేయడంలో జరిగిన పొరపాటు.. చివరకు నగర పోలీస్ కమిషనర్ మార్పు వరకు వెళ్లింది. ఇప్పుడు తెలంగాణ రాజకీయ, పోలీస్ వర్గాల్లో ఇదే హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వ పరంగా పోలీస్ అధికారులు పనిచేయాలి. రాష్ట్ర హోం శాఖ పరిధిలోనే వీరి పని చేయాల్సి ఉంటుంది. కానీ జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నారన్న కోణంలో బిజెపి నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో.. అది కూడా ప్రధాని మోదీ ఫోటో మార్ఫింగ్ చేసి దుష్ప్రచారం చేశారన్న కోణంలో ఏకంగా మెటా అధినేత పైనే కేసు నమోదు చేయడం పోలీస్ అధికారులకు ఇబ్బందికరంగా మారింది. తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులకు ఇది ఒక గుణపాఠమే.

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ దెబ్బతీస్తున్నారు: ఈటల రాజేందర్

దేశంలో ప్రజాస్వామ్యం లేకపోతే రాహుల్ పాదయాత్ర ఎలా సాధ్యమైందన్న ఈటల

ఎన్నికల మేనిఫెస్టో హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

రైతుల రుణమాఫీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశ ప్రతిష్టను దిగజార్చేలా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు. విదేశీ గడ్డపై భారత ఎన్నికల వ్యవస్థను, సుప్రీంకోర్టును రాహుల్ గాంధీ అపహాస్యం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ మాటలు, తీరు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతలా లేవని ఎద్దేవా చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని రక్షించే సైనికులను కూడా అవమానించేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేకపోతే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర ఎలా చేయగలిగారని ఆయన నిలదీశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. "హైదరాబాద్‌కు వచ్చే ముందు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల గురించి రాహుల్ మాట్లాడారా. ఎన్నికల మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారు. విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ లేదు" అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

విశాఖ ఫ్రాంచైజీ ఎప్పుడు?!



(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ను రాబోయే కాలంలో 10 జట్ల నుంచి 12 జట్లకు విస్తరించాలని బీసీసీఐ కసరత్తు చేస్తోంది. అయితే కొత్త ఫ్రాంచైజీల రేసులో పూణే, వడోదర వంటి నగరాల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ ఏపీ ఆర్థిక రాజధానిగా, తూర్పు తీరం ముఖద్వారంగా ఉన్న విశాఖ పేరును కనీస పరిశీలనలోనూ లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. గుజరాత్ ఇప్పటికే అహ్మదాబాద్ ఫ్రాంచైజీని కలిగి ఉండగా మళ్లీ వడోదరకు, మహారాష్ట్రలో ముంబై ఉండగా మళ్లీ పూణేకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచన చేయడమే విడ్డూరం. దేశంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న కాస్మోపాలిటిన్ మహానగరం విశాఖ. అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ ఐపీఎల్ ఫ్రాంచైజీల రేసులో విశాఖ నిలవకపోవడం గమనార్హం.

సత్తా కలిగిన నగరం..

ఆర్థికంగా, వ్యాపార పరంగా చూస్తే విశాఖ ఐపీఎల్ వంటి మెగా ఈవెంట్ ను విజయవంతంగా నడిపేందుకు అత్యున్నత స్థాయి సత్తా కలిగిన నగరం. తూర్పు తీరంలోనే పారిశ్రామిక, ఐటీ, ఫార్మా, పోర్టు ఆధారిత ఎకానమీతో వేలకోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ను నమోదు చేస్తున్న మహానగరం ఇది. ప్రస్తుతం సాగర తీరాన జరుగుతున్న భారీ పెట్టుబడుల సదస్సులు, గ్లోబల్ ఇన్వెస్టెంట్లతో నగరం అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందుతోంది. ఇప్పటికే ఏపీలో బలమైన కార్పొరేట్ గ్రూపులు,, మల్టీ బిలియన్ డాలర్ల వ్యాపార సామ్రాజ్యాలు ఉన్నాయి. ఐపీఎల్ జట్టు వేలంలో బిడ్ వేసేందుకు, స్పాన్సర్ షిప్ లు సమకూర్చేందుకు కావాల్సిన పారిశ్రామిక మద్దతు వైజాగ్ పుష్కలంగా ఉంది. ఒక బిలియన్ డాలర్లకు పైగా పలికే ఫ్రాంచైజీ మార్కెట్ కు అవసరమైన కొనుగోలు శక్తి విశాఖ కార్పొరేట్ రంగానికి ఉంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

గొప్ప ఆతిథ్య మైదానం..

విశాఖలోని ఏసీఏ- వీడిసిఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం దశాబ్దాలుగా అనేక చిరస్మరణీయమైన అంతర్జాతీయ మ్యాచులకు, ఐపీఎల్ హోం మ్యాచ్ లకు విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు రెండో హోం గ్రౌండ్ గా వ్యవహరించింది. అంతేకాకుండా అంతర్జాతీయ విమానాశ్రయం, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ వంటి రాకపోకల సదుపాయాలు, బీచ్ రోడ్డు వెంబడి విస్తరించిన స్టార్ హోటల్, పర్యాటక వసతులు అంతర్జాతీయ జట్లకు, విదేశీ ఆటగాళ్లకు, వీఐపీ అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యం ఇవ్వగలవు. అన్నింటికీ మించి ఎలాంటి వివాదాలు లేని క్రీడా సంస్కృతి విశాఖ సొంతం.

ఎన్నో ప్రయోజనాలు..

అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏపీకి సొంతంగా ఒక్క ఐపీఎల్ జట్టు కూడా లేకపోవడం క్రీడా పరంగా పెద్ద వెలితి. పొరుగున ఉన్న తెలంగాణకు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఉన్నప్పటికీ, ఐదు కోట్ల జనాభా కలిగిన ఏపీకి ప్రాతినిధ్యం వహించే ఒక ప్రత్యేక ఐపిఎల్ ఫ్రాంచైజీ ఉంటే ఆ మార్కెట్ సామర్థ్యం ఊహకందని స్థాయిలో ఉంటుంది. ఏపీ ప్రజల్లో క్రికెట్ పట్ల ఉన్న పిచ్చి, అభిమానం అపారమైనది. వైజాగ్ కేంద్రంగా జట్టు వస్తే ఏపీలోని విశాఖ, విజయవాడ, తిరుపతి, గుంటూరు వంటి నగరాలను ఆ జట్టుకు మద్దతుగా మారుతాయి. ఇది బ్రాడ్కాస్టర్లకు, అడ్వర్టైజర్లకు అద్భుతమైన టిఆర్పి లను, వాణిజ్య ప్రయోజనాలను తెచ్చిపెడుతుంది. అందుకే గుజరాత్, మహారాష్ట్రలకే రెండు చొప్పున జట్లను కట్టబట్టే బదులు.. తూర్పు తీరానికి పెద్దదిక్కుగా ఉన్న విశాఖకు ప్రాధాన్యం ఇస్తే బాగుంటుంది అని అభిప్రాయం వినిపిస్తోంది.



జనగాం గ్రామంలో నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- భారత ప్రభుత్వం ప్రారంభించబడిన ఒక ప్రధాన డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమం శనివారం రోజున జనగాం గ్రామంలోని హై స్కూల్ హెడ్మాస్టర్ కత్తుల ఉదయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో గ్రామములో పలు వీధులలో తిరుగుతూ యువకులకు, గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల గురించి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, యువతలో అవగాహన కల్పించడం అనే కార్యక్రమం ను " నషా ముక్తు విద్యాలయం" అనే కార్యక్రమాన్ని, బాలల దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు మరియు యువకులకు, అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాషముక్త్ విద్యాలయ కోఆర్డినేటర్ హనీఫ్ అహమ్మద్, గ్రామ సర్పంచ్ లోడే రఘు, గ్రామపంచాయతీ కార్యవర్గం, ఉపాధ్యాయులు కరుణ, బుచ్చిరెడ్డి, అమృతచారి, వాణి, శిరీష, వెంకటలక్ష్మి, నాగరాణి, శ్రీధర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇవేం రాజకీయాలు రాహుల్!



(మొదటి పేజీ తరువాయి)

భద్రంగా ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ప్రధాని మోదీ తన ఫోన్ ను ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రధాని తనతో ముఖాముఖి బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ చేశారు. మోదీ కోరుకున్న వేదిక వద్ద, ఆయన సూచించిన న్యాయ నిర్ణేతల సమక్షంలోనే చర్చకు సిద్ధమని తేల్చి చెప్పారు.

సొంత పార్టీ నుంచి అభ్యంతరాలు..

అయితే రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ నేతలతో పాటు కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేక స్పందన వస్తోంది. మోడీపై బలమైన ఆధారాలు ఉంటే ఫోన్లో పెట్టుకోవడం ఏమిటో.. ప్రజల ముందు పెట్టాలి కదా అన్న ప్రశ్న వస్తోంది. తనతో సిబిఐ, ఈడీ, జడ్జిలు కూడా టచ్ లో ఉన్నారంటూ రాహుల్ చెప్పుకుంటూ ఉంటారు. అందుకే ఇప్పుడు ఆయన ఫోన్ లో ఆధారాలపై అనేక రకాల సెటైర్లు పడుతున్నాయి. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయకుండా.. నిరాధారమైన ఆరోపణలు, ఫోన్ టాపింగ్ వంటి అంశాలతో రాహుల్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని బిజెపి ఆరోపిస్తోంది. రాహుల్ ఫోన్ ట్యాప్ చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని... ఆయన రోజు అబద్దాలతోనే రాజకీయం చేస్తున్నారని బిజెపి మండిపడుతోంది.

పార్లమెంటు బయట..

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత వేదికగా ఉంది పార్లమెంట్. అక్కడ కాదని రాహుల్ బయట సవాళ్లు విసరడాన్ని అధికారపక్షం తప్పుపడుతోంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా, బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిన రాహుల్.. పార్లమెంట్ లో చర్చకు రావాలని తాము పదేపదే సవాల్ విసురుతున్న తప్పించుకు తిరుగుతున్నారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సైతం రాహుల్ సవాల్ స్పందించారు. బహిరంగ వేదికల కంటే పార్లమెంటులోనే చర్చకు రావాలని.. అవసరం అనుకుంటే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అయితే రాహుల్ గాంధీ తన వైఖరిని సమర్థించుకుంటున్నారు. ఆయన తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా :దైద రవీందర్

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జోగు లింగస్వామి మాతృమూర్తి జోగు దుర్గమ్మ ఇటీవల మృతి చెందడంతో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు సురేష్, ఉపసర్పంచ్ పామునుగుల్ల సునీత, బుచ్చి రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు చంద్రమౌళి, జంపాల వినయ్, ఏర్పుల విజయ్, అక్కెనపల్లి ఆనంద్, దొడ్డి ముత్తయ్య, నకరకంటి నరేష్, నక్క పెద్ద సైదులు, జోగు ఎల్లయ్య, జోగు నరసింహ, ఏర్పుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలే దేశ భవిష్యత్తు...: రవికుమార్ యాదవ్...



క్రైమ్ మిర్రర్ కొండాపూర్: బాలల దినోత్సవం సందర్భంగా శ్రీరామ్ నగర్ బి-బ్లాక్‌లో బీజేవైఎం నాయకులు బండారి ప్రతీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ పిల్లలు రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. వేడుకలు నిర్వహించిన ప్రతీక్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు అనంత రెడ్డి, రమేష్ యాదవ్, కృష్ణ యాదవ్, వెంకటేష్, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..
18 నుంచి భారీ వర్షాలు!

(మొదటి పేజీ తరువాయి)

మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో నవంబర్ 18, 19 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో, అండమాన్ సముద్రానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 15వ తేదీ ఉదయానికి వాయుగుండంగా, ఆ తర్వాత మరింత తీవ్రమై నవంబర్ 16 సాయంత్రం నాటికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా రూపాంతరం చెందుతుందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ కారణంగా అండమాన్ నికోబార్ దీవుల్లో నవంబర్ 16 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.

మత్స్యకారులకు తీవ్ర హెచ్చరికలు

తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. అలాగే, మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలోకి, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోకి, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని అధికారులు సూచించారు. ఇటీవలే 'అర్నాబ్', 'మురసు' తుపానులు ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అనుభవాల దృష్ట్యా తాజా హెచ్చరికలను తీవ్రంగా పరిగణించి, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హౌస్ అరెస్ట్

భారత్ సమ్మిట్‌ను అడ్డుకుంటామని హెచ్చరించడంతో పోలీసుల ముందస్తు చర్యలు

దేశ ప్రతిష్టను దిగజార్చేలా సదస్సు నిర్వహిస్తున్నారన్న రాంచందర్‌రావు

రాష్ట్రవ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలకు పిలుపునిచ్చిన బీజేపీ శ్రేణులు



హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరుగుతున్న 'భారత్ సమ్మిట్' నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ సదస్సు ముగింపు సమావేశాలకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ హాజరవుతున్న క్రమంలో ఆయన పర్యటనను అడ్డుకుంటామని బీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు.ఈ ఉదయం తార్నాకలోని రాంచందర్‌రావు నివాసం వద్ద ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు భారీగా మోహరించారు. ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా గృహనిర్బంధంలో ఉంచారు. రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకోవడంతో పాటు సమ్మిట్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు నల్లజెండాలతో నిరసనలు చేపట్టాలని రాంచందర్‌రావు పిలుపునివ్వడమే పోలీసుల చర్యకు కారణమైంది.తన గృహనిర్బంధంపై రాంచందర్‌రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు. "భారత్ సమ్మిట్ పేరుతో విదేశీయులను ఆహ్వానించి దేశ ప్రతిష్టను, ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారు" అని ఆయన ఆరోపించారు. దేశ వ్యతిరేక శక్తులతో కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నారని, రాహుల్ గాంధీని రీలాంచ్ చేసేందుకే దీనిని వేదికగా మార్చుకున్నారని ఆయన విమర్శించారు.మరోవైపు తమ పార్టీ అధ్యక్షుడి హౌస్ అరెస్ట్‌పై బీజేపీ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తోందని ఆరోపించాయి. హెచ్‌ఐసీసీ పరిసరాల్లో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 ఆదివారం 15-11-2026



వనస్థలిపురం సాహెబ్‌నగర్ జెడ్పీ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక చొరవ

ఎల్బీనగర్ నవంబర్ 14 (క్రైం మిర్రర్) విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తున్నామని జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా హయత్ నగర్ మండలం వనస్థలిపురంలోని సాహెబ్‌నగర్ లో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశా లలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శనివారంప్రార భించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పరిశీలించిన ఉపాధ్యాయులు, స్థానికులు విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు.విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే ఇతర పుస్తకాలను కూడా చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

సొంత ఖర్చులతో రోడ్డుకు అడ్డుగా ఉన్న భారీ రాయి తొలగింపు

ప్రజా సమస్య పరిష్కారంలో కౌన్సిలర్ షబానా అజీముద్దీన్ చొరవ



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న భారీ రాయిని కౌన్సిలర్ షబానా అజీముద్దీన్ తన సొంత ఖర్చులతో తొలగించే పనులు చేపట్టారు.గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుకు అడ్డంగా ఉన్న ఈ భారీ రాయి ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ సమస్యను గుర్తించిన కౌన్సిలర్ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్వయంగా చొరవ తీసుకొని సొంత ఖర్చులతో రాయిని తొలగించారు.ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యను తన చొరవతో పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన కౌన్సిలర్ షబానా అజీముద్దీన్‌కు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.

స్థానిక సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

అంబేద్కర్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పర్యటన

తాగునీరు కలుషితమం పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు సూచన

కూకట్ పల్లి, నవంబరు 14 (క్రైమ్ మిర్రర్): మూసాపేట్ విభాగం అంబేద్కర్ నగర్‌లో నెలకొన్న సమస్యలపై స్థానికులు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నేడు ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అంబేద్కర్ నగర్ తెలంగాణ తల్లి విగ్రహం పక్కన గల్లి లో తాగునీరు కలుషితమవుతున్నాయని స్థానికులు తూము శ్రావణ్ కుమార్‌కు వివరించారు. వెంటనే నీటి సరఫరా శాఖ అధికారులను ఫోన్ చేసిసమస్య తీవ్రతను వివరించారు. అక్కడ ప్రస్తుతం భూగర్భ మురుగునీటి పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, ఈ సమయంలో తాగునీటి కలుషిత సమస్యను గుర్తించి పరిష్కరిస్తే డబ్బు ఆదాతో పాటు, సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని ఆయన అధికారులకుసూచించారు.కార్యక్రమంలో తూము శ్రీకాంత్, జెల్ల రాము, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలల గ్రామసభలో హాస్టల్ పునఃప్రారంభానికి సంచలన తీర్మానం!

600 మంది మోడల్ స్కూల్ విద్యార్థులకు వసతి కల్పించాలి.. అధికారులకు ప్రజాప్రతినిధుల డిమాండ్



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- గుండాల మండలంలో విద్యార్థుల వసతి సమస్యపై బాలల గ్రామసభ వేదికగా ప్రజాప్రతినిధులు, అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న గుండాల బీసీ బాలుర వసతిగృహాన్ని వెంటనే పునఃప్రారంభించాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. మండలంలోని పలు గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో హాస్టల్‌ను ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, అవసరాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, మండల పంచాయతీ అధికారి కిషన్ మాట్లాడుతూ.. నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా చిన్నారులే రేపటి భావిభారత పౌరులని పేర్కొన్నారు. పిల్లలతో కలిసి బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి మనిషి జీవితంలో విద్యే తరగని ఆస్తి అని, ఎంతటి హోదా, సంపద ఉన్నా విద్యతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని తెలిపారు. నెహ్రూ కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

"హాస్టల్ లేక విద్యార్థులకు అవస్థలు"..

గ్రామసభలో ప్రధానంగా గుండాల మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహం అంశం చర్చకు వచ్చింది. మండలంలోని అనేక గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో ప్రస్తావించారు. గుండాల మోడల్ స్కూల్‌లో సుమారు 600 మంది విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు వసతి సౌకర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గతంలో కొనసాగిన బీసీ బాలుర వసతిగృహాన్ని వెంటనే పునఃప్రారంభించి, విద్యార్థులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామసభ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, ప్రయోగ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగ వేళ ఇంట్లో చోరీ.. నలుగురు నిందితుల అరెస్ట్!

రూ.50 లక్షల విలువైన బంగారం, వజ్రాలు, వెండి ఆభరణాలు స్వాధీనం

రూ.9 లక్షల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, బైక్ సీజ్.. వనస్థలిపురం పోలీసుల ఛేదనలో.. ముఠా గుట్టురట్టు



ఎల్బీనగర్ నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): దీపావళి పండుగ వేళ ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా పూజకు వెళ్లిన ఓ వ్యాపారి ఇంట్లో చోరీకి పాల్పడిన నలుగురు నిందితులను వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన బంగారం, వజ్రాలు, వెండి ఆభరణాలతో పాటు రూ.9 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. శనివారం వనస్థలిపురం ఏసీపి కార్యాలయంలో సిఐ ఎస్ రవిబాబు, డిఐ బి రాజేష్ తో కలిసి ఏసీబీ కరుణాకర్ రావు విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 14న ఉదయం 5 గంటల సమయంలో ఆటోనగర్‌లోని మోహన్ కాంతా వద్ద అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న నిందితులను క్రైమ్ టీమ్ అదుపులోకి తీసుకుంది. వారిని విచారించగా చోరీ సంబంధించిన విషయం బయటపడింది.

దీపావళి పండగ రోజే చోరీ

వనస్థలిపురం సచివాలయ నగర్‌లోని గణేష్ ఆలయం సమీపంలో నివాసముంటున్న వికాస్ కుమార్ అగర్వాల్ నవంబర్ 8న దీపావళి పండుగ సందర్భంగా సాయంత్రం 6.30 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి తన స్టీల్ షాపులో పూజ చేసేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి రాత్రి 8.30 గంటలకు ఇంటికి చేరుకోగా ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంట్లో పరిశీలించగా 210 గ్రాముల బంగారం, 13 గ్రాముల వజ్రాలు, 540 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు సుమారు రూ.10 లక్షల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పక్కా ప్రణాళికతో దొంగతనం: నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పక్కా ప్రణాళిక రూపొందించినట్లు పోలీసులు వెల్లడించారు. ఆటోనగర్‌లో జెసిపి ఆపరేటర్లుగా పనిచేసే సమయంలో గత పదేళ్లుగా పరిచయం ఉన్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని అతని ఇంటిని గుర్తించారు. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న అనంతరం ఇద్దరు నిందితులు తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి ఆభరణాలు, నగదు దొంగిలించారు. మరో నిందితుడు బాధితుడి స్టీల్ షాపు వద్ద ఉంటూ సెల్‌ఫోన్ ద్వారా మిగతా వారికి సమాచారం అందించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

స్వాధీనం చేసుకున్న సొత్తు: పోలీసులు నిందితుల నుంచి మొత్తం రూ.50 లక్షల విలువైన 21 తులాల బంగారు ఆభరణాలు, 15 గ్రాముల వజ్రాల ఆభరణాలు, 54 తులాల వెండి వస్తువులు. రూ.9 లక్షల నగదు సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మరియు నిందితులు ఉపయోగించిన ఐదు సెల్‌ఫోన్లు,నేరానికి ఉపయోగించిన పల్సర్-150 బైక్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్న ఏసీబీ తెలిపారు.ఎస్ఐలు వి. రవి, డి. మల్లయ్యతో పాటు వనస్థలిపురం క్రైమ్ టీమ్ ఈ కేసు ఛేదనలో పాల్గొన్నారు.

ఆధునిక భారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర చిరస్మరణీయం - బండి రమేష్

కేపీహెచ్‌బీ కాలనీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్



కూకట్‌పల్లి, నవంబరు 14 క్రైమ్ మిర్రర్: ఆధునిక భారతదేశ నిర్మాణంలో తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర కొనియాడదగినదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ప్రతి ఒక్కరికీ విద్యా అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మహానేత నెహ్రూ అని కొనియాడారు.మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ ఫోర్త్ ఫేస్ ప్రాథమిక పాఠశాలలో గృహ నిర్మాణ సంఘం విభాగ అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన జరగాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. కుల, మత, ఆర్థిక వివక్షలకు తావులేకుండా ప్రతి చిన్నారికి విద్య అందాలని నెహ్రూ ఆనాడే ఆకాంక్షించారని, విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని తెలిపారు.చిన్నపిల్లలంటే నెహ్రూకు ఎంతో ప్రేమ, అభిమానం ఉండేవని, బాలల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి గుర్తుగా చిన్నారులు ఆయనను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలుచుకునేవారని తెలిపారు. అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, పేద విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనేక మార్పులు తీసుకొస్తున్నారని బండి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్, శంకర్ గౌడ్, రంగమోహన్, సంధ్య, బాబ్జి కుమార్, నలినీకాంత్, బొచ్చు మల్లీ, అపర్ణ, విజయలక్ష్మి, కళ్యాణ్, అబ్దుల్లా, నితీష్ తదితరులు పాల్గొన్నారు.



మేడి లింగయ్య నివాళులు అర్పించిన మందకృష్ణ మాదిగ

మేడి ప్రియదర్శిని రమేష్ కుటుంబాన్ని పరామర్శించి, లింగయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు

చిట్యాల క్రైమ్ మిర్రర్ : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ రమేష్ మేడి తండ్రి మేడి లింగయ్య మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మేడి లింగయ్య మృతి చెందిన రోజు మరియు సంతాప దినాల్లో ఆంధ్రాలో వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న కారణంగా రాలేకపోయిన మందకృష్ణ మాదిగ శనివారం హైదరాబాద్‌లోని వారి స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంప్రియదర్శిని రమేష్ మేడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, మేడి లింగయ్య ఒక గొప్ప సామాజికవేత్త, మానవతావాది అని, వారి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని అన్నారు.

వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ 23వ వార్షికోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.. వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ





కూకట్‌పల్లి, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో కొలువుదీరిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 23వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అమ్మవారికి అభిషేకాలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రజాపద్దుల సంఘం అధ్యక్షుడు అరికెపూడి గాంధీ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కూకట్‌పల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ డి. స్వామి గౌడ్, ఎస్సైలు రవీందర్ రెడ్డి, మహిళా ఎస్సైలు స్రవంతి, స్వాతి, మాజీ కార్పొరేటర్ రోజాదేవి, గొట్టుముక్కుల పెద్ద భాస్కర్ రావు, వెంకట్రావు తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు జి. రవీందర్ కుమార్, లావణ్య దంపతులు వార్షికోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జె. పురంధర్ రెడ్డి, సునీత దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రామకృష్ణ వీధి, పరిసర ప్రాంతాల కాలనీవాసులపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి జి. రామచంద్రరావుతో పాటు కాలనీవాసులు చంగల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీధర్, జి. ప్రసాద్, వెంకటేశ్వరరావు, కిషోర్, పురుషోత్తం, సుధాకర్, ఆర్. కార్తీక్, స్వామి, అశ్విత్, నందు, సాయి భార్గవ్, సుబ్బారెడ్డి, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహిళల్లో లావణ్య, ఉష, సుహాసిని, మంజుల, లక్ష్మి, అన్నపూర్ణ, కరుణ, పద్మజ, శ్రీలత, సునీత తదితరులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అన్నప్రసాద వితరణ ఏర్పాట్లలో సహకరించారు. వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పోలీసు అధికారులకు, కాలనీవాసులకు, కమిటీ సభ్యులకు, భక్తులకు దేవాలయ కమిటీ అధ్యక్షుడు జి. రవీందర్ కుమార్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జె. పురంధర్ రెడ్డి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. అమ్మవారి నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం, వేలాది మంది భక్తుల రాకతో రామకృష్ణ వీధిలో పండుగ వాతావరణం నెలకొంది.

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి వేడుకలు

భరత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు .. భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి



బాలానగర్, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలో భరత్ నగర్ కాలనీలో భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి వేడుకలను భరత్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం భరత్ నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నారులంటే ఎంతో ప్రేమాభిమానాలు కలిగిన నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, పిల్లలే దేశ భవిష్యత్తు అని, వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. విద్య, క్రమశిక్షణ, ఐక్యతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేరి సతీష్, బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాధు ప్రతాప్ రెడ్డి, సీహెచ్ కొండల్ రెడ్డి, మేకల మైఖేల్, మొయిస్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కళ్యాణ్ బాబు, యువజన విభాగం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, శ్రీధర్ చారి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు నరేష్ బాబు, రాజు, నాగేశ్వరరావు, శీను, పెద్దబాబు, దేవిడ్, భిక్షపతి గౌడ్, రత్నారావు, రమేష్, మహిళలు అమృత, అనూష, లావణ్య, కవిత, ఆలయ కమిటీ అధ్యక్షుడు మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్, ఉపాధ్యాయులు, కాలనీ పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సందడి నెలకొనగా, నెహ్రూ ఆశయాలను స్మరించుకుంటూ బాలల భవిష్యత్తుకు ప్రాధాన్య తనివ్వాలనే సందేశాన్ని కార్యక్రమం చాటిచెప్పింది.



చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

యూరో కిడ్స్ స్పోర్ట్స్ డే వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: చిన్నారుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు.రామచంద్రాపురం డివిజన్‌లోని స్పోర్టివ్ క్లబ్‌లో యూరో కిడ్స్ బీరంగూడ, పటేల్‌గూడ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మౌనిక రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సాహభరితమైన క్రీడా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.



కొత్త ఓపెన్ కాస్ట్ గనులను ప్రైవేటీకరించనివ్వం: వాసిరెడ్డి సీతారామయ్య



ప్రైవేటు సంస్థలు టెండర్లు దక్కించుకుంటే ప్రాజెక్టులను అడ్డుకుంటాం

డిమాండ్ల సాధన కోసం 18, 19 తేదీల్లో జీఎం కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు

మందమర్రి, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): సింగరేణిలో నూతనంగా ప్రారంభించనున్న ఓపెన్ కాస్ట్ గనులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. ప్రైవేటు సంస్థలు టెండర్లు దక్కించుకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆ ప్రాజెక్టులను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. శనివారం మందమర్రిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పాత గనులు మూతపడటం, కొత్త గనులు ప్రారంభం కాకపోవడంతో కోల్ బెల్ట్ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా శ్రావణపల్లి, సత్తుపల్లి ఓసీల టెండర్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో, సింగరేణి యాజమాన్యం స్వయంగా పాల్గొని వాటిని దక్కించుకోవాలని డిమాండ్ చేశారు. గత పాలకులు టెండర్లలో పాల్గొనకుండా ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికుల ఉద్యోగ భద్రతను దెబ్బతీశారని, ఫలితంగా ఆ ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే తప్పిదం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విమర్శించారు.

అంగీకరించిన డిమాండ్లను అమలు చేయాలి

33 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వగా, యాజమాన్యం కేవలం 24 డిమాండ్లకు మాత్రమే అంగీకరించిందని తెలిపారు. మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు ఇప్పటికీ ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఆర్ఎల్‌సీ సమక్షంలో అంగీకరించిన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నెల 18, 19 తేదీల్లో సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట రెండు రోజుల పాటు నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలకు విక్రయించిన బొగ్గు, విద్యుత్‌కు సంబంధించి రావాల్సిన రూ. 60 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్, నాయకులు ఇప్పకాయల లింగయ్య, పెద్దపల్లి బానయ్య, గోపతి సత్యనారాయణ, ఎగేటి రాజేశ్వరరావు, సి.వి.రమణ, పిట్ కార్యదర్శులు సంజీవ్ కుమార్, హేమచందు, జువ్వాజి శ్రీనివాస్, శెట్టి రాజేందర్, జెట్టి మల్లయ్య, భూక్యా రాజేందర్, డొక్కు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

‘మై కాలనీ - మై వాయిస్’లో సమస్యల ఏకరువు..

అధికారులకు శ్రీ కళ్యాణి నగర్ వాసుల వినతి



బాలానగర్, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కళ్యాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికుల సమస్యల పరిష్కారం కోసం ‘మై కాలనీ – మై వాయిస్’ (వీఏ జశీశ్రీశీఅఎ – వీఏ ఎశీఱఎవ) పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేదిక ద్వారా కాలనీ వాసులు తమ రోజువారీ ఇబ్బందులను అసోసియేషన్ సభ్యుల ద్వారా నేరుగా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జలమండలి, పోలీస్ మరియు పారిశుద్ధ్య విభాగాల అధికారులు పాల్గొని, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానికుల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా ఈ క్రింది సమస్యలను అధికారుల ముందుంచారు. కలుషితమైన నాలా నీటి నుంచి ముఖ్యంగా ఉదయం వేళల్లో తీవ్ర దుర్వాసన వెలువడుతోందని, దీనివల్ల స్థానికులు తరచూ అనారోగ్య బారిన పడుతున్నారని వాపోయారు. కాలనీ రోడ్లపై మైనర్లు వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ అంతరాయంతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిఘా పెంచి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను కోరారు. కాలనీలో పరిశుభ్రత కోసం రోడ్లను క్రమం తప్పకుండా ఊడ్చాలని, పూడికతీత పనులను సకాలంలో చేపట్టాలని, అలాగే సమయానికి తాగునీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ.. చెత్త నిర్వహణ, పనిచేయని వీధిలైట్లు, భవన నిర్మాణ వ్యర్థాలను అక్రమంగా పారవేయడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ఎల్-నినో (జుశ్రీ చీఱశీ) పరిస్థితులపై ప్రభుత్వ సూచనలను ప్రస్తావిస్తూ.. భవిష్యత్ తరాల కోసం ప్రతి ఇంటిలో నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రపాల్, భార్గవ్ నాయుడు, వెంకటేశ్వర్లు, అజయ్ మున్నా, ఇతర కార్యవర్గ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

తల్లిపై కన్నకొడుకు హత్యాయత్నం

ఇల్లు ఖాళీ చేయించిందనే కక్షతో ఘాతుకం

రోకలి కర్రతో దాడి.. నిందితుడి అరెస్టు





మందమర్రి నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్) ఇల్లు ఖాళీ చేయించిందనే కక్షతో కన్నతల్లిపై ఓ కుమారుడు రోకలి కర్రతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఎస్సై జి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన గాదె సారక్క(65) చెన్నూరులో పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. విద్యానగర్‌లోని సొంత ఇంట్లో ఆమె కుమారుడు గాదె రాజమల్లు(46) నివాసముండేవాడు. ఇల్లు ఖాళీ చేయాలని సారక్క కోరుతుండటంతో తల్లీకొడుకుల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. గత నెలలో బంధువులు, పెద్దమనుషుల సమక్షంలో జరిగిన పంచాయితీ తీర్మానం మేరకు రాజమల్లు ఇల్లు ఖాళీ చేసి, హెచ్‌పీ పెట్రోల్ బంక్ వెనుక ఉన్న అద్దె ఇంటిలోకి మారాడు.తనను ఇంటి నుంచి బయటకు పంపించిందనే కోపం పెంచుకున్న రాజమల్లు తల్లిని అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో సారక్క చెన్నూరు నుంచి విద్యానగర్‌లోని ఇంటికి వచ్చారు. తాళం తీసి ఇద్దరూ లోపలికి వెళ్లిన తర్వాత ఇల్లు ఖాళీ చేసే విషయమై మళ్లీ వాగ్వాదం జరిగింది. తీవ్ర ఆగ్రహానికి లోనైన రాజమల్లు అక్కడే ఉన్న రోకలి కర్రతో తల్లి తలపై బలంగా కొట్టాడు. ఈ దాడిలో సారక్క తలకు తీవ్ర రక్తగాయమై కుప్పకూలిపోవడంతో నిందితుడు రోకలి కర్రను తీసుకొని పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో విద్యానగర్‌లోని నిందితుడి అద్దె ఇంటి వద్ద రాజమల్లును అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. దాడికి ఉపయోగించి ఇంట్లో దాచి ఉంచిన రక్తపు మరకలు గల రోకలి కర్రను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 15-11-2026



హయత్‌నగర్‌లో స్వపరిపాలన దినోత్సవం!

విద్యార్థులే ప్రజాప్రతినిధులు.. ఉపాధ్యాయులుగా, అధికారులుగాఅయినవేల పాఠశాలలో సందడి

ఎల్బీనగర్ నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్) హయాత్ నగర్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశా లలోస్వపరిపాలన దినోత్సవాన్ని శనివారంనాడు ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ప్రభుత్వ శాఖల వనితీరును కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.ఈ సంర్భంగా విద్యార్థులు ప్రజాప్రతి నిధు లు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.వివిధ శా ఖల నిర్వహణ,వాటి విధులు ,బాధ్యతలను వివరిస్తూ తమ ప్రతి భను చాటుకున్నారు.ప్రత్యేకంగా కనుబరి చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు పి.రమాదేవి బహుమతులు అందజేసి అభినం దించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పదో తరగతిలో టాపర్‌గా నిలిచిన హత్నూర సర్పంచ్ కుమార్తె

శ్రావణికి పాఠశాల యాజమాన్యం సన్మానం..

నిర్మాణ్ సంస్థ నుంచి రూ.10 వేల నగదు బహుమతి



హత్నూరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: హత్నూరు గ్రామ సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య రెండో కుమార్తె నల్లోల్ల శ్రావణి హత్నూరలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 2026 బ్యాచ్ పదో తరగతిలో టాపర్‌గా నిలిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా శ్రావణిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అదేవిధంగా నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్రావణి ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకంగా రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు. చదువులో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రావణిని పలువురు అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదల, కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని శ్రావణి విజయం నిరూపించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

కార్తీక మాసంలో వైభవంగా సీజీఆర్

నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

గుమ్మడిదలలో ఆధ్యాత్మిక శోభ.. భక్తిశ్రద్ధలతో పూజలు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: కార్తీక మాస పవిత్ర శనివారం సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు, స్వామివారి నామస్మరణతో నివాసం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం నుంచే సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలు కొనసాగాయి. చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆయన సతీమణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిమ్ముల సంధ్య దంపతులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. మాజీ సర్పంచులు చిమ్ముల లలిత, నరసింహ రెడ్డి దంపతులు, చిమ్ముల దీప, నరేందర్ రెడ్డి దంపతులు సైతం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆత్మీయుల రాకతో నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక సందడిని నింపాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం..

టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీకి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అభినందనలు..

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ







కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించా రు.టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా శనివారం సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి సత్కరించారు. నూతన కమిటీ సభ్యులను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని, సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ ఐక్యతతో ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తూ సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టిడబ్ల్యూజేఎఫ్ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.అనంతరం పేట్ బషీరాబాద్ సీఐ శ్రీధర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టుల సేవలు అభినందనీయమని సిఐ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నూతన కమిటీ సమన్వయంతో ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఏ. గోవిందరావు, కార్యదర్శి పి. బ్రహ్మచారి, ఉపాధ్యక్షుడు ఎం. దివాకర్, సంయుక్త కార్యదర్శి శ్రీశైలం, కమిటీ సభ్యులు కుమార్ గౌడ్, సాయిరాజ్, ప్రవీణ్, సుస్మిత రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ నేతల ఇళ్ల ముట్టడి!

రాహుల్ గాంధీ పర్యటనపై బీజేవైఎం ఆగ్రహం.. గుండాలలో దిష్టిబొమ్మ దహనం

నిరుద్యోగులకు రెండులక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

మూడేళ్లయినా ఎందుకు అమలు చేయలేదు? -- బీజేపీ యువమోర్చా నేతల నిలదీత



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి రాష్ట్రానికి ఎలా వస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీజేపీ యువమోర్చా నాయకులు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను మూడేళ్లు గడుస్తున్నా నెరవేర్చకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ గుండాల మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల యువమోర్చా అధ్యక్షుడు రొయ్యల ఉపేందర్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ నాయకుడు మచ్చ వివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కామారెడ్డి డిక్లరేషన్‌లో తెలంగాణ నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీల అమలులో పురోగతి లేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు సమాధానం చెప్పకుండా మళ్లీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారని నిలదీశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా 'రాహుల్ గాంధీ గో బ్యాక్' అంటూ యువమోర్చా నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని, తెలంగాణలో అడుగడుగునా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, సైదులు, ప్రధాన కార్యదర్శి ఆవుల సాయితేజ, కోశాధికారి నర్సింగోజు పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, గుండాల గ్రామ బూత్ అధ్యక్షులు అవిరెండ్ల సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సుంకరి బిక్షం గౌడ్‌ను ఘనంగా సన్మానించిన అద్దంకి సునీల్

నల్లగొండ క్రైమ్ మిర్రర్: పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన సుంకరి బిక్షం గౌడ్‌ను నల్లగొండ జిల్లా కార్యదర్శి అద్దంకి సునీల్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అద్దంకి సునీల్ శాలువా కప్పి బిక్షం గౌడ్‌ను సత్కరించారు.ఉద్యోగ విరమణ అనంతరం ఆయన చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ రంగానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.



నవంబర్ 18న డీజేఎఫ్ రాష్ట్ర 11వ మహాసభలు

ప్రతి దళిత జర్నలిస్టు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలి

డీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర 11వ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క దళిత జర్నలిస్టుకు డీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి పిలుపునిచ్చారు. మహాసభల ఏర్పాట్లలో భాగంగా సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి దళిత జర్నలిస్టు మహాసభలకు హాజరై దళిత జర్నలిస్టుల ఐక్యతను చాటాలని కోరారు. జర్నలిస్టులకు సంబంధించిన సంక్షేమ పథకాలు ప్రథమంగా దళిత జర్నలిస్టులకు అందాలంటే మనమంతా ఐక్యంగా ఉండి మన బలాన్ని నిరూపించుకోవాలని అన్నారు. దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర 11వ మహాసభలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామని అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు దానం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేరడ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



చిట్యాల క్రైమ్ మిర్రర్ : చిట్యాల మండలం నేరడ స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామసభలో భాగంగా బాలల సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మిరియాల వెంకటేశం, గ్రామ కార్యదర్శి సీహెచ్ సరిత హాజరయ్యారు. విద్యార్థులు విభిన్న వేషధారణలు, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని, చెట్లను విరివిగా పెంచడం ద్వారా వర్షాలు కురిసే అవకాశాలను మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లం నాగరాజు, ఉపాధ్యాయులు పి. హేమలత, రంగ రామలింగయ్య, పోషం లింగస్వామి, వాలంటీర్ సుమలత, ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-11-2026
7

నెహ్రూ నాటిన అభివృద్ధి విత్తనాలే నేడు మహావృక్షాలు

దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత నెహ్రూ: జగ్గారెడ్డి

సంగారెడ్డిలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానాయకుడు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు. నెహ్రూ నాడు దేశంలో నాటిన అభివృద్ధి విత్తనాలే నేడు మహావృక్షాలుగా మారి ప్రజలకు నీడను, ఫలాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశ తొలి ప్రధానిగా నెహ్రూ బాధ్యతలు చేపట్టిన సమయంలో దేశంలో ఆహార కొరత, పరిశ్రమల లేమి, మౌలిక వసతుల కొరత వంటి అనేక సమస్యలు ఉన్నాయని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ దూరదృష్టితో వ్యవసాయ, పారిశ్రామిక, విద్యారంగాల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు బాటలు వేశారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియకు పటిష్టమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ శాసన, న్యాయ వ్యవస్థల బలోపేతానికి కృషి చేశారని, బలహీన వర్గాలకు అండగా నిలిచే పాలన అందించారని కొనియాడారు. నెహ్రూ అనంతరం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రులుగా దేశాభివృద్ధికి విశేష సేవలు అందించారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. సోనియాగాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ పదవిని స్వీకరించకుండా త్యాగానికి నిదర్శనంగా నిలిచారని అన్నారు. నెహ్రూ--గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలు, త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ--గాంధీ కుటుంబం పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటైన ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయని వివరించారు. సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందాయని పేర్కొన్నారు.నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు మహావృక్షాలుగా ఎదిగి ప్రజలకు నీడనిస్తూ ఫలాలను అందిస్తున్నాయని జగ్గారెడ్డి అభివర్ణించారు. ఆనాటి కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన పరిశ్రమలు, ప్రాజెక్టుల ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు.దేశ నిర్మాణం కోసం నెహ్రూ--గాంధీ కుటుంబం చేసిన సేవలు, త్యాగాలు, బలిదానాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని, ఆ మహానేతల సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



సొంత ఖర్చులతో బస్టాండ్ నిర్మాణం.. ప్రయాణికుల ఇబ్బందులకు పరిష్కారం

రామకృష్ణాపురంలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి) : గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి, వారికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తలకొండపల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి ముందడుగు వేశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో బస్టాండ్ సదుపాయం లేక ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు ఎండకు, వానకు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తన సొంత నిధులతో బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనుల్లో భాగంగా శనివారం బస్టాండ్ స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. బస్టాండ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గట్ల కేశవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, లక్ష్మయ్య, బి.శేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతిరెడ్డి అచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు మహేష్, బాబు, ముత్యాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గంలో 1,703 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లబ్ధిదారులకు పింఛన్ల ప్రొసీడింగ్స్ అందజేత





క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పిస్తూ వారి జీవితాల్లో భరోసా నింపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను శనివారం కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వారికి పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగించే నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే పింఛన్లు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు కావడం సంతోషకరమని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలానికి చెందిన 609 మంది, కల్వకుర్తి మండలానికి చెందిన 588 మంది, కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 385 మంది, చారకొండ మండలానికి చెందిన 121 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే అందజేశారు. మొత్తం నాలుగు ప్రాంతాలకు చెందిన 1,703 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాస్తారోకో



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబర్ 14: దళిత నాయకుడు దైద సత్యం ఇంటిపై దాడి చేసి, ఆయన కుమారుడు దైద శ్రీకాంత్‌ను కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా గాయపరిచిన షరాబు జగదీష్‌తో పాటు ఆయన అనుచరులను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మిర్యాలగూడలోని రైతుబజార్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దీపావళి రోజున బాణాసంచా కాల్చవద్దని చెప్పినందుకే కుల అహంకారంతో దైద సత్యం ఇంటిపై మూకుమ్మడిగా దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో ఆయన కుమారుడు శ్రీకాంత్ తలకు తీవ్ర గాయమైందని, అడ్డుకునేందుకు ప్రయత్నించిన పలువురు కూడా గాయపడ్డారని తెలిపారు. ఘటన జరిగి వారం రోజులు కావస్తున్నా నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, ఏ అగ్రవర్ణాలపైనా తమకు ద్వేషం లేదని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని పేర్కొన్నారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు బాధితులకు అండగా నిలిచి, నిందితుల అరెస్టుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక, ఎంసీపీఐయు, మాల మహానాడు, ఎంఆర్పీఎస్, టీఎంహెచ్ఎఫ్, ఎఐఎంఐఎం, ఎంజేఎస్, బీఎస్పీ, అంబేద్కర్ యువజన సంఘం, ఎంపీఎస్, విహెచ్పీఎస్ తదితర సంఘాల నాయకులు వసుకుల మట్టయ్య, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ముండ్లగిరి కాంతయ్య, మొండికత్తి లింగయ్య, కుందారపు రమేష్, దైద వెంకటేష్, పుట్టల దినేష్, షేక్ గాలిబ్, తరి ఎల్లయ్య, సయ్యద్ ఫరూక్, మచ్చ ఏడుకొండలు, మడుపు శ్రీనివాస్, వి.జానయ్య, పరంగి శ్యాం, సందాల శంభయ్య, కోట చంద్రబాబు, ఉబ్బపల్లి రాజ్ కుమార్, పోతుగంటి కాశి, పోలేపాక సురేందర్, దైద శ్రీనివాస్, దైద రాజీవ్, దైద సైదులు, దైద సంజయ్ కుమార్, అవిరెండ్ల విజయ్, చిత్రం ఉమా, పూలమ్మ, నందిపాటి నరేష్, ఏపూరి మహేష్, మంద శేఖర్, దైద పవన్, బొబ్బిలి నరసింహ, సాయినాథ్, శరత్, కిరణ్, శంకర్, మాలిక్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణాలకు నష్టం జరగనివ్వం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం బడంపేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్పేట్ లోని వసంత్ విహార్ ఫేజ్-1, మర్రి లక్ష్మమ్మ లేఅవుట్, గీతం లేఅవుట్, ప్లాటినం సిటీ, సరస్వతి ఎన్‌క్లేవ్ తదితర కాలనీల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రధానంగా 100 అడుగుల రోడ్డు విస్తరణ వల్ల తమ ఇళ్లు, దుకాణాలు తొలగిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సబితా ఇంద్రారెడ్డి ఎన్నో కష్టాలు పడి రైతులు, స్థానిక ప్రజలు నిర్మించుకున్న ఇళ్లు, దుకాణాలకు నష్టం కలగకుండా చూడటమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 100 అడుగుల రోడ్డు విస్తరణ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. అవసరానికి అనుగుణంగా 30 నుంచి 40 అడుగుల రహదారి ఏర్పాటు చేసేలా ఎంపీ, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు వెల్లడించారు. ప్రజల ఇళ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనులు ఆలస్యం కావడానికి పరిపాలనా మార్పులు, నిధుల వినియోగంపై జరుగుతున్న తనిఖీలు కారణమని వివరించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే వేసవిలో హైదరాబాద్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంటూ, కాలనీల్లో బోర్లు ఉన్నవారు అవసరమైన సమయంలో ఇతరులకు కూడా నీటిని అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వారి ఇళ్లు, దుకాణాలకు నష్టం కలగకుండా రోడ్డు విస్తరణ సమస్యను పరిష్కరించడంతో పాటు, కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అండగా ఉంటామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లిఖి కృష్ణారెడ్డి, కర్రె బలవంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు.. 2,500 మందికి కొత్త పింఛన్లు

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు) అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో 222 మంది, ఆమనగల్లు మండలంలో 195 మంది, కడ్తాల్ మండలంలో 553 మంది, మాడ్గుల మండలంలో 911 మంది, తలకొండపల్లి మండలంలో 619 మంది కలిపి మొత్తం 2,500 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యానాయక్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, సీఓ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం అర్హులైన నిరుపేదలకు చేరేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శివలింగం, నిట్ట నారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, ఎంపీడీవో జైరాం తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 ఆదివారం 15-11-2026



నర్మాడ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవం

గండిపేట(క్రైమ్ మిర్రర్): భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న శంషాబాద్ మండలం నర్మాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి గ్రామస్థాయిలో అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలస్వామి, ఉపసర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు వెంకటయ్య, రాజు యాదవ్, విష్ణు, నాగేష్, సంధ్య, నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఎస్ఎం క్యాబ్ సర్వీసులతో ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి!

రోజుకు రూ.500 నుంచి రూ.800 వరకు ఆదాయం కోల్పోతున్న డ్రైవర్లు

బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నంద కిషోర్ ఆవేదన



గండిపేట(క్రైమ్ మిర్రర్): గ్రీన్ ఎస్ఎం ఎలక్ట్రిక్ క్యాబ్ సర్వీసుల కారణంగా ఆటో, టాక్సీ డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నంద కిషోర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్వీసులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ జేబీఎస్, శంషాబాద్ విమానాశ్రయం, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లతో కలిసి ధర్నాలు నిర్వహించారు. గతంలో రోజుకు 15 నుంచి 20 ట్రిప్పులు చేసే ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం ఐదు ట్రిప్పులు కూడా దొరకడం లేదని, ఫలితంగా రోజుకు రూ.500 నుంచి రూ.800 వరకు ఆదాయం కోల్పోతూ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందని నంద కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆటో, టాక్సీ డ్రైవర్ల ఉపాధిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రీన్ ఎస్ఎం క్యాబ్ సర్వీసులను నిలిపివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై.. స్వయం పరిపాలన దినోత్సవం

జెడ్పీహెచ్ఎస్ శివరాంపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శివరాంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల పాత్రను స్వయంగా పోషించడం ద్వారా బోధనలోని బాధ్యతలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా శ్రీనునాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో తాను కూడా విద్యార్థుల మాదిరిగానే ఉపాధ్యాయుడిగా మారి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నానని గుర్తుచేశారు. విద్యార్థులకు ఇలాంటి అవకాశం మళ్లీ మళ్లీ రాదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి చేరుకున్నప్పుడు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఎంతో గర్వపడతారని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, జనార్దన చారి, వెంకటయ్య, జంగయ్య, వరప్రసాద్, సుధాకర్, రాజమహేందర్ రెడ్డి, గ్యాంగ్య, రూపాదేవి, సురేష్, జ్యోతి, సులక్షణ, ఉదయలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..





ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

పుస్తక పఠనంతో విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం సమాజ ప్రగతికి బాటలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14: పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని సాధించవచ్చని, సమాజ అభ్యున్నతికి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ.. గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలు మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని అందించే కేంద్రాలని అన్నారు. పుస్తక పఠనం మనిషిలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను, సమాజం పట్ల అవగాహనను పెంపొందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా మంచి పుస్తకాలను చదివే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల ద్వారా అందించే విజ్ఞానాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు యువత, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది,యువత, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ పోలీసుల చాకచక్యం.. ఇద్దరు వాహన దొంగల అరెస్ట్

గండిపేట(క్రైమ్ మిర్రర్): వాహన దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి మొత్తం 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వరుస వాహన చోరీలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు, పక్కా సమాచారంతో వాహన తనిఖీలు నిర్వహించి నిందితులను పట్టుకోవడంతో పలు చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయి. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 13వ తేదీన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ సమీపంలో నక్క శ్రీనివాస్ యాదవ్‌కు చెందిన యమహా ఆర్ఎక్స్ 135 మోటార్ సైకిల్ ఏపీ13బి6855 చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు, నిఘాను ముమ్మరం చేశారు. నవంబర్ 13న బండ్లగూడ జాగీర్ ఎక్స్ రోడ్స్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు యువకులను ఆపి విచారించారు. వారి వద్ద ఉన్న యమహా ఆర్ఎక్స్ 135 బైక్ చోరీకి గురైన వాహనంగా గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులు బిల్లకంటి ప్రశాంత్ రావు అలియాస్ బంటి (19), రాచర్ల అఖిల్ (19). వీరిద్దరూ స్నేహితులు కాగా, విద్యార్థులుగా ఉన్నారు. ప్రశాంత్ తన స్నేహితుడికి చెందిన పల్సర్ ఎన్ఎస్ 200 బైక్ ప్రమాదంలో దెబ్బతినడంతో దాని మరమ్మతుల కోసం సుమారు రూ.70 వేల అప్పు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వివిధ ఉద్యోగాలు చేసినప్పటికీ తగిన ఆదాయం లేక అప్పు తీర్చలేకపోయాడు. మరోవైపు ఇద్దరికీ వ్యక్తిగత ఖర్చుల కోసం డబ్బు అవసరం కావడంతో ఆర్థిక ఇబ్బందులు, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో బైక్‌ల దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఐదు కేసులకు సంబంధించిన ఐదు చోరీ వాహనాలతో పాటు, నేరాలకు ఉపయోగించినట్లు భావిస్తున్న రివర్ ఎలక్ట్రిక్ స్కూటర్ (టిజి12బిబి7899)ను పోలీసులు





స్వాధీనం చేసుకున్నారు. అదనంగా మరో నాలుగు యమహా ఆర్ఎక్స్ 100 బైక్‌లు, ఒక పల్సర్ ఎన్ఎస్ 200 బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐదు వాహనాలకు సంబంధించిన యజమానుల వివరాలను గుర్తించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. నిందితులు బిల్లకంటి ప్రశాంత్ రావు, రాచర్ల అఖిల్‌లను నవంబర్ 13న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులను ఛేదించి చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసు బృందాన్ని రాజేంద్రనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రత్యేకంగా అభినందించారు. వాహన చోరీల నియంత్రణకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ తుమ్మల యుగేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టేందుకు తన వంతు సహకారం అందిస్తానని, మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాలని కోరారు. గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్ శ్రీ పాలకుర్తి , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ , గ్రేడ్-I లైబ్రేరియన్ శ్రీ సి. మాల్సూరు , జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కే.వి.ఎస్.ఎల్.ఎన్. రాజు పాల్గొన్నారు. అలాగే గ్రేడ్-III లైబ్రేరియన్లు బాబు , శ్రీ వెంకటేశ్వర్లు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.







రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు గులాబీ గూటికి

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి




గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా బలం చేకూరింది. అత్తాపూర్ సర్కిల్ ఇన్‌ఛార్జి పోరెడ్డి ధర్మారెడ్డి, సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల యాదన్న ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, నాయకులు సుమారు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, సరికొండ దుర్గేష్, వీర్లపల్లి నవీన్, ఉపాధ్యక్షులు రవీందర్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, మంచర్ల చిరంజీవి, శివ ముదిరాజ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గౌతమ్, శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షుడు ముక్రంఖాన్, పటేల్, జహీరుద్దీన్, బండ రాజేష్ యాదవ్, అకిరా నందన్, విజయ్, వినోద్, లక్కీ తదితరులతో పాటు నియోజకవర్గంలోని పలు డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-11-2026
9

క్వాంటం టెక్నాలజీ పరిశోధనకు సీబీఐటీ--ట్రైక్వాంటా ల్యాబ్స్ చేయూత

విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పరిశోధన, శిక్షణ అవకాశాలు.. ప్రత్యేక క్వాంటం ల్యాబ్ ఏర్పాటు



గండిపేట(క్రైమ్ మిర్రర్): భవిష్యత్తు సాంకేతిక విప్లవంలో కీలక పాత్ర పోషించనున్న క్వాంటం టెక్నాలజీ రంగంలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) మరో కీలక ముందడుగు వేసింది. ఈ రంగంలో విద్యా సహకారం, పరిశోధన, నైపుణ్యాభివృద్ధిని విస్తరించే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సీబీఐటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి. నరసింహులు, ట్రైక్వాంటా ల్యాబ్స్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ నాగ చైతన్య కోసనం సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం హార్డ్‌వేర్ తదితర రంగాల్లో విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన అవకాశాలు కల్పించడమే ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశం. ఈ ఒప్పందంలో భాగంగా సీబీఐటీలోని మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలు సంయుక్తంగా పనిచేయనున్నాయి. అల్ట్రా హై వాక్యూమ్ సిస్టమ్స్, క్వాంటం హార్డ్‌వేర్, క్వాంటం కంట్రోల్ ఎలక్ట్రానిక్స్, హైబ్రిడ్ క్వాంటం--క్లాసికల్ అల్గారిథమ్స్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ భాగస్వామ్యంలో అత్యంత కీలకమైన అంశంగా సీబీఐటీలో ప్రత్యేకంగా క్వాంటం టెక్నాలజీ టీచింగ్ అండ్ రీసెర్చ్ ల్యాబొరేటరీని ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రయోగశాల ద్వారా విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానమే కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాక్టికల్ అవగాహన, పరిశోధన అనుభవం కల్పించనున్నారు. అలాగే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఉమ్మడి పరిశోధనా ప్రాజెక్టులు, సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి, పాఠ్యప్రణాళికలో ఆధునిక అంశాల చేర్పు వంటి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను భవిష్యత్తు సాంకేతిక రంగాలకు సిద్ధం చేయడంలో ఈ ఒప్పందం దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సలహాదారు డాక్టర్ యు.కె. చౌదరి, అంతర్జాతీయ మరియు పరిశ్రమల సహకారాల సలహాదారు డాక్టర్ బార్లా, పరిశోధన మరియు అభివృద్ధి విభాగం అసోసియేట్ హెడ్ డాక్టర్ టి. సుధాకర్ బాబు, ఈసీఈ ప్రొఫెసర్, ఇన్‌ఛార్జ్ హెడ్ డాక్టర్ శాస్త్రి, మెకానికల్ ఇంజినీరింగ్ ఇన్‌ఛార్జ్ హెడ్ డాక్టర్ సోలమన్ రాజ్, ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ వై. రమాదేవి, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ స్వాత్మారాం పాల్గొన్నారు. అలాగే గణితశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒప్పంద సమన్వయకర్త డాక్టర్ సంతోషి కుమారి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, ట్రైక్వాంటా ల్యాబ్స్ భాగస్వామి డాక్టర్ అశోక్ ఉదయగిరి, ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రతినిధి పృథ్వీ, ఈసీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు. క్వాంటం టెక్నాలజీ రంగంలో భారతదేశం తన పరిశోధనా సామర్థ్యాన్ని మరింత పెంపొందించుకోవాల్సిన ప్రస్తుత తరుణంలో సీబీఐటీ--ట్రైక్వాంటా ల్యాబ్స్ భాగస్వామ్యం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతరశాఖ పరిశోధనలకు ఊతమివ్వడంతో పాటు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని విద్యాసంస్థ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

మణికొండ జెడ్పీహెచ్ఎస్‌కు 2 ఎకరాల 36 గుంటల భూమి కేటాయింపు

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు గ్రామస్థుల కృతజ్ఞతలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. పాఠశాలలో చదువుతున్న సుమారు 1,500 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంలో సహకరించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు మణికొండ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం సుమారు 1,500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలో తరగతి గదులు, స్థలం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు తరగతి గదులు నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు పాఠశాలకు అదనపు స్థలం కేటాయించాలని గ్రామస్థులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మణికొండ గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిల్లా కలెక్టర్‌తో పాటు గండిపేట తహసీల్దార్‌కు లేఖలు రాసి పాఠశాలకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా అవసరాలను పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ అధికారులు సమర్పించిన వివరాలను పరిశీలించి, పుప్పాలగూడ పరిధిలోని సర్వే నంబర్ 454/1లో ఉన్న 2 ఎకరాల 36 గుంటల భూమిని పాఠశాల అవసరాల కోసం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాఠశాల అభివృద్ధికి, అదనపు తరగతి గదుల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి గ్రామస్థులు, పాఠశాల ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకుని వెంటనే స్పందించి భూమి కేటాయింపునకు కృషి చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ ప్రక్రియలో సహకరించిన గండిపేట తహసీల్దార్‌కు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, మాజీ ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, ఉపాధ్యాయులు శివరాం, వెంకటప్ప, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్, గంగాధర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

సేంట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థుల అవగాహనా ర్యాలీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): బాలల దినోత్సవన్నీ పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి దుర్గనగర్ లోగల సేంట్ అంథోని హై స్కూల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎల్ నీనో ప్రభావంపైన ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు. అందుకోసం శనివారం నెహ్రూ జయంతి చిన్నపిల్లలా దినోత్సవం లో పాఠశాల నుంచి మైలార్ దేవ్ పల్లి, దుర్గనగర్ చౌరస్తా, కట్టేదాన్, గణేష్ నగర్, టీఆన్ జీవోఏస్ కాలనీ నుంచి,ఆరంఘర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం ఏంతమేరకు ప్రజలపైన చూపుతుందో ఈ ర్యాలీలో విద్యార్థులు సందేశాన్ని తెలియజేసారు. విద్యార్థులు భారీ ప్లేకార్టులు పదర్శిస్తూ నీటి కొరతతో నీటిని ఎలా వినియోగించాలి, నీటిని వృదచేయకుండా ఎలా సంరక్షించుకోవాలి అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. పాఠశాల కరస్పండెంట్ నందిగామ అభిషేక్ (కిరణ్ కుమార్) ఆధ్వర్యంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది సమక్షంలో విద్యార్థులు ర్యాలీలో ఉత్సహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి నీరు ఆవశ్యకత ఏంత ప్రాముఖ్యమో తెలియజేసారు. ప్రతిఒక్కరు నీటిని సంరక్షించుకోవాలని సూచించారు. భవిషత్తులో నీటి వినియోగంలో ఏంత జాగ్రత్తలు ఏంత పాటిస్తే అంత మేలని సూచించారు. మానవ మనుగడకు నీరే ప్రాముఖ్యమని తన అభిప్రాయాన్ని తెలిపారు. అడగంటి పోతున్న భూగర్భ జలాలు, వర్షాకాలం వానలు పండక ఏర్పడుతున్న నిత్యావసర వస్తువుల ధరలు పేరుతున్నా నేపథ్యలో నీటిని జారత్తగా సద్వినియోగం ఒక్కటే సరైన మార్గం అన్నారు.చుక్క చుక్కను ఒడిసిపట్టి నీటిని సంరక్షించాల్సిన భాద్యత మనందరి పైన ఉందన్నారు. ఈ ర్యాలీ అవగాహన కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలి.. నిష్పక్షపాత విచారణ జరపాలి

పీజేటీఎస్‌ఏయూ వీసీపై లైంగిక వేధింపుల ఆరోపణలు..

రాజేంద్రనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఉద్యోగ, విద్యార్థి సంఘాల సంయుక్త డిమాండ్

విచారణ పూర్తయ్యే వరకు వీసీని విధుల నుంచి తప్పించాలి..

కీలక ఆధారాలను భద్రపరచాలి



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మహిళా ప్రొఫెసర్ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్, నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆరోపణలపై విచారణలో ఎలాంటి రాజకీయ, పరిపాలనా ఒత్తిళ్లకు తావులేకుండా స్వతంత్రంగా దర్యాప్తు జరగాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం రాజేంద్రనగర్ ప్రెస్‌క్లబ్‌లో సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ డాక్టర్ సల్లా సౌజన్య మాట్లాడుతూ.. మహిళా కమిషన్ విచారణ సందర్భంగా బాధితురాలి వాదనకు, ఆమె సమర్పించాల్సిన ఆధారాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు విషయంలో జాప్యం జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత మహిళకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ వ్యవహారాన్ని కులపరమైన వివాదంగా చిత్రీకరించే ప్రయత్నాలను ఖండించారు. తాము ఏ కులానికి వ్యతిరేకం కాదని, బాధితురాలు కూడా బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళా ప్రొఫెసరేనని గుర్తుచేశారు. కులం పేరుతో అసలు సమస్యను పక్కదారి పట్టించడం సరికాదని, తమ పోరాటం కులాల కోసం కాదని, బాధితురాలికి న్యాయం జరగడం కోసమేనని స్పష్టం చేశారు. 65 ఏళ్ల పదవీ విరమణ వయోపరిమితి పెంపుపై తాము గతంలోనే వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఆ అంశాన్ని ప్రస్తుత వివాదంతో ముడిపెట్టి తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. గవర్నర్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా విచారణ జరపాలని కోరారు. అధ్యక్షుడు డాక్టర్ పవన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. గవర్నర్ ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి విచారణ కమిటీని స్వాగతిస్తున్నామని, అయితే విచారణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని అన్నారు. విచారణపై విశ్వవిద్యాలయ పరిపాలనా ప్రభావం పడకుండా వీసీని తాత్కాలికంగా విధుల నుంచి తప్పించి విచారణ చేపట్టాలని గవర్నర్, ముఖ్యమంత్రిని కోరారు. ఉపాధ్యక్షుడు డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ.. ఈ వ్యవహారానికి సంబంధించిన కీలక ఆధారాలు మాయం కాకుండా భద్రపరచడం అత్యంత అవసరమన్నారు. గత ఏడాది కాలానికి సంబంధించిన కాల్ రికార్డులు, పరిపాలనా భవనం, గెస్ట్‌హౌస్‌లోని సీసీటీవీ ఫుటేజీని సంబంధిత అధికారులు చట్టప్రకారం స్వాధీనం చేసుకుని భద్రపరచాలని డీజీపీని కోరారు. విచారణకు వీసీ ఎలాంటి పరిపాలనా అధికార ప్రభావం లేకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి ఉద్యమ నాయకుడు సత్యమూర్తి నాయక్ మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో మహిళల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదన్నారు. మహిళా ప్రొఫెసర్ చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అవి నిరూపితమైతే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను కాపాడటంతో పాటు బాధితురాలికి న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మహిళా ప్రొఫెసర్‌కు తగిన రక్షణ కల్పించాలని, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను భద్రపరచాలని, ఉన్నతస్థాయి కమిటీ ద్వారా స్వతంత్ర విచారణ జరిపించాలని ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆరోపణలు విచారణలో నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశం ద్వారా విశ్వవిద్యాలయంలో మహిళా ఉద్యోగుల భద్రత, పరిపాలనా పారదర్శకత, ఫిర్యాదుల పరిష్కారంలో న్యాయబద్ధమైన విధానాల అవసరాన్ని సంఘాల నాయకులు మరోసారి ప్రస్తావించారు.

మైలార్‌దేవ్‌పల్లిలో వివాహిత మహిళ అదృశ్యం



గండిపేట(క్రైమ్ మిర్రర్): బాబుల్ రెడ్డి నగర్‌కు చెందిన కారెడ్డి మీనాక్షి (29) అనే వివాహిత మహిళ అదృశ్యమైనట్లు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు అందింది. నవంబర్ 13న రాత్రి భర్త ఇంటికి తిరిగి వచ్చేసరికి భార్య ఇద్దరు పిల్లలతో సహా కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన మీనాక్షి ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, చామనఛాయ కలిగి ఉంటారని, తెలుగు మాట్లాడతారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు వెంటనే మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

తరువులే మన బతుకు తెరువులు

డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

హిమాన్ను 23వ జన్మదినోత్సవం సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్‌లో పూలు, పండ్ల మొక్కల నాటకం



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: వరంగల్ అడిషనల్ కలెక్టర్ గణేష్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఎకో క్లబ్ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, ఎకో క్లబ్ మహిళా విభాగపు సభ్యురాలు శ్రీమతి కె. నాగమణి, సైదులు దంపతుల కుమారుడు హిమాన్ను 23వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని బీసీ స్టడీ సర్కిల్ ప్రాంగణంలో పూలు, పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, “తరువులే మన బతుకు తెరువులు” అని పేర్కొన్నారు. చెట్లే మన జీవనాధారమని, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ, ఎల్‌నినో వంటి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో పచ్చదనం పెంపొందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న వరంగల్ అడిషనల్ కలెక్టర్ గణేష్ చౌరవ, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అభినందనీయమని ఎకో క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఎకో క్లబ్ అధ్యక్షులు రామచందర్, కార్యదర్శి రాకం శ్యాంబాబు, కోశాధికారి టీవీ రాజు, నాగమణి ముఖ్య అతిథి డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉష, ఎకో క్లబ్ సభ్యులు, బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్


Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

10 ఆదివారం 15-11-2026

మైలార్‌దేవ్‌పల్లిలో బజరంగ్ దళ్ అఖిల భారత కన్వీనర్ కిషన్ ప్రజాపతి పర్యటన

బలోపాసన కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం



గండిపేట(క్రైమ్ మిర్రర్): భాగ్యనగర్ పర్యటనలో భాగంగా బజరంగ్ దళ్ అఖిల భారత కన్వీనర్ శ్రీ కిషన్ ప్రజాపతి మైలార్‌దేవ్‌పల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బలోపాసన కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం ప్రేమావతిపేటలోని బజరంగ్ దళ్ జిల్లా కో-కన్వీనర్ శ్రీరామ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కిషన్ ప్రజాపతి మాట్లాడుతూ.. భాగ్యనగర్‌లో హిందూ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిని అడ్డుకునేందుకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజ ఐక్యత, ధార్మిక విలువల పరిరక్షణ కోసం సంఘటితంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చట్టబద్ధమైన మార్గాల్లో తమ కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ప్రాంత కన్వీనర్ ముఖేష్ యాదవ్, సిటీ కన్వీనర్ అఖిల్, సిటీ కో-కన్వీనర్ రాహుల్, జిల్లా కన్వీనర్ పవన్‌తో పాటు పలువురు బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత్ సమిట్‌లో పాల్గొన్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి వాసిరెడ్డి నరేష్

హెచ్‌ఐసీసీలో ప్రముఖ నేతలతో కలిసి అంతర్జాతీయ సదస్సుకు హాజరు



గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక హెచ్‌ఐసీసీ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమిట్ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన నాయకుడు వాసిరెడ్డి నరేష్ పాల్గొన్నారు. రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, మంత్రులతో కలిసి ఆయన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ సమిట్‌లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ సమావేశాలు, చర్చా కార్యక్రమాల్లో వాసిరెడ్డి నరేష్ పాల్గొని పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులకు అవకాశాలు, పారిశ్రామిక రంగ ప్రగతి, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురావడం వంటి కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్న భారత్ సమిట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఇలాంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదికలు తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తాయని పేర్కొన్నారు.

బీజేపీలోకి కాంగ్రెస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుల భారీ చేరికలు

పుప్పాలగూడ, నెక్నాంపూర్‌లో కాషాయ జెండా దిశగా రాజకీయ సమీకరణాలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీకి రాజకీయంగా బలం చేకూరింది. నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు కాషాయ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. నెక్నాంపూర్ డివిజన్ అధ్యక్షుడు తివారి విజ్ఞేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్న పలువురు సీనియర్ నాయకులు, వారి అనుచరులు బీజేపీ తీర్థం పుచ్చుకోవడం ప్రాంతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో పిట్టల సత్యనారాయణ, గుంటి జైరాజ్, నర్సింహారావు, యాదగిరి, రాజేష్, సంపత్, రవికుమార్, సాయికిరణ్, మురళి, కార్తీక్, సందీప్, మహేష్ కుమార్, ప్రవీణ్, నవీన్, ప్రభాకర్, రాజు, మహేందర్, కృష్ణ, సతీష్, విజయకుమార్, రాము, బెందరి వెంకటేష్, అఖిలేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజన్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీశైలం, మల్లేష్ యాదవ్, బట్ట సత్యనారాయణ, వేణు కుమార్, శంకర్ సింగ్, ఆనంద్ రావు, సదా పటేల్, మోహన్ సింగ్, సచిన్ సింగ్, దొడ్డి రాము, బాలకృష్ణ, విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక స్థాయిలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. రానున్న రోజుల్లో పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేస్తామని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

నార్సింగి సర్కిల్‌లో 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో పరిశుభ్రమైన సైబరాబాద్‌కు శ్రీకారం

గండిపేట(క్రైమ్ మిర్రర్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నవంబర్ 13 నుంచి 24వ తేదీ వరకు నార్సింగి సర్కిల్-45 పరిధిలో ఈ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఒక్కో అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని పారిశుధ్య పనులు చేపట్టేలా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ పరిధిలో పేరుకుపోయిన చెత్త కుప్పలు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు , ఖాళీ స్థలాలు, రోడ్లు, ఫుట్‌పాత్‌లు, చెరువులు, పార్కులు, వాణిజ్య ప్రాంతాలు తదితర ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి శుభ్రం చేయనున్నారు. పారిశుధ్య సేవలు సక్రమంగా అందని కాలనీలు, కొత్తగా ఏర్పడిన లేఅవుట్లు, విస్తరించిన నివాస ప్రాంతాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

రోజువారీ కార్యాచరణ ఇలా..

నవంబర్ 13 -- పేరుకుపోయిన చెత్త, ఖాళీ స్థలాల శుభ్రత: మొదటి రోజు సర్కిల్ పరిధిలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన చెత్త కుప్పలు, జీ.వీ.పీ.ఎల్, ఖాళీ స్థలాలను గుర్తించి పూర్తిస్థాయిలో శుభ్రం చేయనున్నారు. ఖాళీ స్థలాల యజమానులు పరిశుభ్రత పాటించకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. బహిరంగ ప్రదేశాల్లో నిరుపయోగంగా వదిలేసిన వాహనాల యజమానులకు మూడు రోజుల గడువుతో నోటీసులు జారీ చేయనున్నారు. నవంబర్ 14 -- పారిశుధ్య సేవలు అందని ప్రాంతాలపై దృష్టి: రెండో రోజు పారిశుధ్య సేవలు సక్రమంగా అందని కాలనీలు, కొత్త లేఅవుట్లు, విస్తరించిన నివాస ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టనున్నారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణకు అవసరమైన కార్మికులు, వాహనాలను ఏర్పాటు చేసి చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోనున్నారు.నవంబర్ 16 -- నిర్మాణ వ్యర్థాల తొలగింపు: మూడో రోజు రోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా పారవేసిన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను తొలగించనున్నారు. వీటిని నిర్దేశిత ప్రదేశాలకు తరలించి ప్రాసెసింగ్ కేంద్రాలకు పంపించనున్నారు. అక్రమంగా వ్యర్థాలను పారవేసే వ్యక్తులు, నిర్మాణ యజమానులను గుర్తించి జరిమానాలు విధించనున్నారు.నవంబర్ 17 -- పోస్టర్లు లేని సైబరాబాద్: నాలుగో రోజు ప్రభుత్వ గోడలు, విద్యుత్ స్తంభాలు, ప్రహరీ గోడలు, భవనాలు, గేట్లపై అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన పోస్టర్లు, ప్రకటనలు, వాల్ రైటింగ్‌లను తొలగించనున్నారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చినా తొలగించని నిరుపయోగ వాహనాలపై కూడా చర్యలు తీసుకోనున్నారు. నవంబర్ 18 -- బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత: ఐదో రోజు ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లు, కూడళ్లు, బస్‌స్టాప్‌లు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్త, దుమ్ము, నిర్మాణ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దనున్నారు.నవంబర్ 19 -- డివైడర్లు, పార్కుల శుభ్రత: ఆరో రోజు ప్రధాన రహదారుల మధ్య ఉన్న డివైడర్లు, రోడ్డు మార్జిన్లలో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించనున్నారు. పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి గ్రీన్ వేస్ట్‌ను పూర్తిగా తొలగించనున్నారు.నవంబర్ 20 -- ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా ప్రాంగణాల శుభ్రత: ఏడో రోజు ప్రభుత్వ కార్యాలయాలు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు, ఆటస్థలాలు, కమ్యూనిటీ హాళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యాలయాల ప్రాంగణాలు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు నిరుపయోగ వస్తువులను తొలగించనున్నారు.నవంబర్ 21 -- ఫ్లైఓవర్లు, వంతెనల పరిసరాల శుభ్రత: ఎనిమిదో రోజు సర్కిల్ పరిధిలోని ఫ్లైఓవర్లు, వంతెనలు, అండర్‌పాస్‌లను శుభ్రం చేయనున్నారు. అక్కడ పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించనున్నారు. విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాలను కూడా పరిశుభ్రం చేయనున్నారు.నవంబర్ 23 -- చెరువులు, నీటి వనరుల పరిరక్షణ: తొమ్మిదో రోజు చెరువులు, నీటి వనరులు, బేబీ పాండ్లపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. చెరువుల్లో తేలియాడుతున్న చెత్త, వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వాకింగ్ ట్రాక్‌లు, చెరువులకు వెళ్లే మార్గాలు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయనున్నారు.నవంబర్ 24 -- మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత: పదో రోజు మార్కెట్లు, వాణిజ్య వీధులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యాపార సంస్థల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టనున్నారు. దుకాణాల పరిసరాల్లో చెత్త తొలగించడంతో పాటు ప్రతి వ్యాపార సంస్థ నుంచి క్రమం తప్పకుండా చెత్త సేకరించేలా చర్యలు తీసుకోనున్నారు. ముఖ్యంగా 'నో బిన్ -- నో ట్రేడ్' విధానాన్ని అమలు చేస్తూ తడి, పొడి చెత్త కోసం వేర్వేరు చెత్త బుట్టలు ఏర్పాటు చేయించనున్నారు. చెత్తను ఉత్పత్తి చేసిన ప్రదేశంలోనే వేరు చేయడంపై వ్యాపారులకు అవగాహన కల్పించనున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపార సంస్థలపై జరిమానాలు, ఇతర చర్యలు తీసుకోనున్నారు.



అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్...

ఈ పది రోజుల కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, చేపట్టిన పనులకు సంబంధించిన ఫొటోలు, పూర్తి వివరాలతో రోజువారీ నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అన్ని పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. పది రోజుల పాటు కొనసాగే ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ద్వారా నార్సింగి సర్కిల్ పరిధిలోని కాలనీలు, ప్రధాన రహదారులు, పార్కులు, చెరువులు, వాణిజ్య ప్రాంతాలు మరింత పరిశుభ్రంగా మారుతాయని అధికారులు ఆశిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారుల చర్యలతో పాటు ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాలు, వ్యాపారులు కూడా బాధ్యతగా వ్యవహరించి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాల్సిన అవసరం ఉంది.

రాజేంద్రనగర్‌లో ఏడో తరగతి విద్యార్థిని అదృశ్యం.. కిడ్నాప్ కలకలం

స్కూల్‌కు వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాని బాలిక.. రంగంలోకి దిగిన పోలీసులు

మహిళ అదుపులోకి.. యువకుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడో తరగతి చదువుతున్న మైనర్ బాలిక అదృశ్యం కలకలం రేపింది. పాఠశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో ఆరా తీసినా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే.. ఏడో తరగతి చదువుతున్న బాలిక స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే సాయంత్రం వరకు ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు మొదట పరిసర ప్రాంతాల్లో వెతికారు. సమీప బంధువులకు ఫోన్ చేసి బాలిక ఆచూకీ గురించి విచారించారు. అయినప్పటికీ ఎలాంటి సమాచారం లభించకపోవడంతో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ కుమార్తె కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ బిడ్డను ఎలాగైనా గుర్తించి క్షేమంగా ఇంటికి తీసుకురావాలని పోలీసులను వేడుకుంటున్నారు. బాలికకు ఓ మహిళ మాయమాటలు చెప్పి, ఓ యువకుడితో పంపించిందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు సదరు మహిళను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. బాలికను తీసుకెళ్లినట్లు అనుమానిస్తున్న యువకుడి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక అదృశ్యమైన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బాలిక ఎవరితో వెళ్లింది? ఏ మార్గంలో వెళ్లింది? అనే అంశాలపై ఆధారాలు సేకరిస్తున్నారు. కిడ్నాప్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మైనర్ బాలిక ఆచూకీ గుర్తించేందుకు రాజేంద్రనగర్ పోలీసులు ప్రత్యేకంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బాలికను క్షేమంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే లక్ష్యంగా పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.



చిప్పలపెల్లి పీరమ్మ కు పలువురు నివాళులు

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన చిప్పలపెల్లి పీరమ్మ ఇటివలే అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం దశదిన కర్మ సందర్భంగా పీరమ్మ చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి,దిశ రిపోర్టర్ బత్తుల ఉపేందర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడ్డి రాజబహుదుర్ రెడ్డి, బత్తుల వెంకట నర్సు, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బత్తుల సురేష్, ఇరుగు దర్గయ్య, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్, హైదర్‌గూడ ప్రాంతాల్లో సివిల్ సప్లై శాఖ అధికారులు బియ్యం హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అలాగే 25 కిలోల బియ్యం బ్యాగును 26 కిలోలుగా చూపిస్తూ వినియోగదారుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.



ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రాజేంద్రనగర్ ఏఎస్ఓ పుల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, చెకింగ్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.